31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 31 మార్చి 2026 పేజీలు : 8

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన -2లో

### వృద్ధ తల్లిదండ్రుల

## సంరక్షణ చట్టం



- బిల్లు ఆమోదం చారిత్రాత్మకం
- బిల్లు ఆమోదంలో ముఖ్యమంత్రి కృషి వెలకట్టలేనిది
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 30.:** వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను చట్టబద్ధం చేస్తూ ఉద్యోగుల జీతాల నుంచే పోషణ ఖర్చు అందజేసే విదంగా బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోధించి అమలు దిశగా తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రి దూరదృష్టి నిర్ణయంపై సీనియర్ సిటిజన్స్ సంఘాలు ప్రశంసిస్తున్నా యని వృద్ధ తల్లి దండ్రుల సంక్షేమా న్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మ కమని దీనిపట్ల ఒక మంత్రిగా తాను గర్విస్తున్నానని రాష్ట్ర సాఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యోగస్తులు -2లో

### ప్రభుత్వం సాగునీటి

## సౌకర్యాలను మెరుగుపర్చాలి




- తుమ్మడిహెట్టికి రూ.52 కోట్ల కేటాయించడం దారుణం
- ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందో అర్థం కావడం లేదు.
- మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30 :** ప్రభుత్వం సాగునీటి సౌకర్యాలను మెరుగుపర్చాలని, తుమ్మడ హెట్టికి రూ. 52 కోట్ల కేటాయించడం దారుణమని, ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందో అర్థం కావడం లేదని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి సౌకర్యం మెరుగుపరచాలనే భావనతో ఆనాడు -2లో

### హుజురాబాద్ మునిసిపాలిటీలో

### ఎన్నికల పేరిట

# నిధులు స్వాహా?



- రూ.35 లక్షలకు పైగా నిధుల దుర్వినియోగం?
- ఎన్నికల ఖర్చుకు ఆడిట్ లేదనే ధీమాతో దుర్వినియోగం!

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్):** హుజురాబాద్ మునిసిపల్ ఎన్నికల పేరిట భారీగా నిధులు దుర్వినియోగ ౦మైనట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగాయి. 13న ఫలితాలు వ చ్చాయి. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల కింద రూ. 20 లక్షలు కేటాయించినట్లు తెలుస్తోంది. నిజానికి ఈ నిధులను ఎన్నికల నిర్వహ ణకు వినియోగించాల్సి ఉంది. ఎన్నికల ఏర్పాట్లకు ఖర్చయ్యే నిధులకు ఆడిట్ ఉండదని నిబంధన ఆసరా చేసుకొని అధికారులు సిబ్బంది నిధుల దుర్విని యోగానికి పాల్పడ్డట్లు విమర్శలు వినిపి స్తున్నాయి. రాష్ట్రంలో హుజురాబాద్ లాంటి సుమారు 30 వార్డులు, 30 వేల మంది ఓటర్లు ఉన్న ఇతర మున్సిపా లిటీల్లో 20 నుండి 30 లక్షల వరకు చూపగా... హుజురాబాద్ లో మాత్రం రూ. 64 లక్షలు ఎన్నికల ఖర్చుగా చూపినట్లు తెలుస్తోంది. దీనిపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవైపు మున్సిపాలిటీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి.. ఔట్సోర్సింగ్, పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉండగా.. ఇష్టారాజ్యంగా ఎన్నికల నిర్వహణ పేరిట జనరల్ ఫండ్ నుండి నిధులను ఖర్చు చేయడాన్ని పలువురు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ. 20 లక్షలు ఇవ్వగా మిగిలింది జనరల్ ఫండ్ నుండే చెల్లిస్తారని తెలుస్తోంది. గతంలో పాలకవర్గం లేనప్పుడు కూడా అప్పటి అధికారులు ఆచీతూచి చెల్లింపులు చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా చూశారు. ఎన్నో కొత్త పనులు నిర్వహించారు. కానీ కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ.. ఎన్నికల ఖర్చుల పేరిట పెద్ద ఎత్తున బిల్లులు సృష్టించి లేని, చేయని పనులకు చెల్లింపులు చేయడం విస్మయానికి గురిచేస్తోంది. -2లో

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి....** ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మునిసిపాలిటీలో... ఎన్నికల పేరిట నిధుల స్వాహా?

**మొదటి పేజీ తరువాయి....**అత్యంత విలువైన ప్రజాధనాన్ని అధికారులు ఎన్నికల పేరిట దుర్వినియోగం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు సిబ్బందికి కూడా నామమాత్రంగానే చెల్లింపులు చేసినట్టు తెలుస్తోంది. శానిటేషన్ కు సంబంధించి పెద్ద ఎత్తున బిల్లులు పెట్టినట్టు తెలుస్తోంది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.. హుజురాబాద్ మునిసిపల్ ఎన్నికల వ్యయంపై విచారణ జరిపి.. ఇందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాల్సి ఉంది.

### సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం

## డ్రైవర్ల ప్రధాన బాధ్యత

**-వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి**

**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 30:** సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని, వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా వేయించుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్. అలైవ్.. ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్" కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కోరుట్ల, మెట్పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్ మరియు ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రత పై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడీ లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయన్నారు.

# వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం

**మొదటి పేజీ తరువాయి....** తమ తల్లిదండ్రుల బాధ్యతలను విస్మరిస్తే వారి జీతాలలో 15 శాతం వరకు కోత విధించే బిల్లును శాసన సభలోప్రవేశపెట్టి అనంతరంమండలి లోనూ ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన,అంకిత భావానికి నిదర్శనమని,ఈ విషయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని అభివర్ణించారు. సీనియర్ సిటిజన్స్ మంత్రిగా తన హయాంలో ఈ బిల్లు ఆమోదించబడడం గర్వంగా ఉందని,కుటుంబ విలువలను కాపాడే దిశగా ఇది ఒక సంచలనాత్మక అడుగని తెలిపారు. సోమవారం అసెంబ్లీ లో ఈ బిల్లుకు చట్టబద్ధత లభించిన నేపథ్యంలో, వివిధ సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిసి ఘనంగా సత్కరించడంతో పాటు దేశ చరిత్ర లోనే అరుదైన ఆలోచనగా ఈ బిల్లును ఉద్దేశించి కొనియాడారు. వృద్ధ తల్లిదండ్రుల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా రాష్ట్ర సీఎం తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యం, ఆర్థిక ఇబ్బందులు,ఒంటరితనం వంటి సమస్యలకు ఈ చట్టం సమగ్ర పరిష్కారంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.పిల్లల పై నైతిక బాధ్యతతో పాటు చట్టబద్ధ బాధ్యత ను కూడా నిర్దేశించడం ద్వారా కుటుంబ వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు.ఈ బిల్లును సమర్థంగా ముందుకు తీసుకెళ్లడం లో అధికారులు కీలక పాత్ర పోషించారని,అలాగే సీనియర్ సిటిజన్స్ ఈ బిల్లు అమలు విషయంలో పూర్తి సహకారం అందించాలని మంత్రి అడ్లూరి కోరారు.ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత చట్టరూపం దాల్చనుందని తెలిపారు. అనంతరం వయో వృద్ధుల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ముఖ్యమంత్రికి ఘన సన్మానం నిర్వహించాలని సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు ప్రతిపాదించ గా, మంత్రి అడ్లూరి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి డి. పార్థసారథి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు మంత్రి అడ్లూరి ని శాలువాలతో సత్కరించారు. వృద్ధుల సమస్య లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగేమహిళా, శిశు సంక్షేమం, సీనియర్ సిటిజన్స్ విభాగాల కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజల సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ చట్టం అమలు లోకి వస్తే వృద్ధ తల్లిదండ్రులు గౌరవంతో, భద్రతతో జీవించే అవకాశం కలుగుతుందని తెలిపారు.

### ప్రభుత్వం సాగునీటి

# సౌకర్యాలను మెరుగుపర్చాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉమ్మడి రాష్ట్రంలో 2004 లో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తదుపరి ఎస్సారెస్పీ దిగువన కడెం ప్రాజెక్టు నీటిని నిలువ రింప చేసే విధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టబడడం దానితో పాటుగా తుమ్మిడి హట్టి నుండి ప్రాణహిత నది జలాలను పొందే విధంగా 152 మీటర్ లెవెల్ లో బ్యారేజ్ నిర్మాణం చేయాలని నిర్ణయించారన్నారు. దానికి అను గుణం గా కాలువలు కూడా తవ్వారని, తదుపరి ఎన్నికలు రావడం రాజశేఖర్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ వారి ఆకస్మిక మరణం తదుపరి మహారాష్ట్ర ప్రభుత్వం బ్యారేజ్ నిర్మాణ లెవెల్ 152 మీటర్కు అభ్యంతరాలు తెలపడం అది పురోగతి నిలిచిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ మహారాష్ట్ర ప్రభుత్వంతో చేపట్టిన చర్చలు ఫలితం 152 లెవెల్ మీటర్స్ తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయాలని తలంచడం జరిగిందో దానిని 148 మీటర్స్ కుదించే విధంగా దానితో పాటుగా దిగువ 100 మీటర్ల లెవెల్ లో మేడిగడ్డ వద్ద దానికి ప్రతిగా ఇంకో బ్యారేజ్ నిర్మాణం చేపట్టారన్నారు. మేడిగడ్డ నుండి అన్నారంకు ఎత్తిపోయడం, అన్నారం నుండి సుందిళ్లకు ఎత్తిపోవడం సుందిళ్ల నుండి ఎల్లంపల్లికి ఎత్తిపోసే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ రూపొందించి మూడు బ్యారేజీలు నిర్మాణం చేపట్టడంతో ఈ మూడు ఎత్తిపోతల పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ రెండు బ్లాక్స్ క్రాక్స్ రావడం దానితోనే ఎత్తిపోతలు నిలిచిపోవడం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు పరిశీలించి 2025 ఏప్రిల్లో నివేదిక ఇచ్చారని, ఈ రిపోర్ట్ ఇచ్చి దాదాపు సంవత్సర కాలం గడుస్తుందని. ఈ రెండు సంవత్సరాలుగా అదృష్టం కొద్ది ప్రకృతి సహకరించడం మేడిగడ్డ లిఫ్ట్ అవసరం లేకుండా ఉత్తర తెలంగాణ గాని హైదరాబాద్ నగర త్రాగునీటి సరఫరా గాని ఇతర అవసరాలు దేనికి కూడా ఇబ్బందులు లేకుండా గడిచిపోయిందన్నారు. భవిష్యత్తులో ఇదే విధమైనటువంటి ప్రకృతి మనకు సహకరిస్తుందని భావించలేమని, తీవ్రమైన కరువు వచ్చే అవకాశం ఉందని మనం వార్తలలో చూస్తున్నామని, మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్స్ క్రాక్స్ వచ్చాయో దీనికి సంబంధం లేకుండా తుమ్మడి ఏటి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయాలని 148 మీటర్స్ లెవెల్ లోనైనా బ్యారేజ్ నిర్మాణం చేసుకొని కాలువలు డిజైన్ చేసుకొని అక్కడి నుండి సుందిళ్లకు నీటిని తరలించవచ్చన్నారు. దాదాపు రెండేళ్లు గడిచిపోయాయని, మూడో బడ్జెట్ ప్రతిపాదించారని, మిగిలేవి రెండే బడ్జెట్లే మిగిలి ఉంటాయని, ఈ వేసవి గడిచిపోతుందని, ఇంతవరకు మేడిగడ్డ గాని అన్నారం గాని సుందిళ్ల గాని మరమ్మతులు చేపట్టడానికి కార్యచరణ రూపొందించకపోవడం దారుణమన్నారు. మేడిగడ్డ క్రాక్స్ వచ్చినా కానీ డిఫెక్ట్ లైబిలిటీ కాంట్రాక్టర్ బాధ్యత ఉందని, కాంట్రాక్టర్ తోని పని చేయించే అవకాశం ఉందని, కాంట్రాక్టర్ చేయక ఇబ్బందులు కలిగిస్తే ప్రభుత్వం నిర్మాణం చేపట్టి కాంట్రాక్టర్ పైన క్రిమినల్ యాక్షన్ తీసుకోవచ్చన్నారు. సివిల్ రికవరీ చర్యలు చేపట్టవచ్చని, తుమ్మడిహెట్టి వద్ద నిర్మాణం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రణాళికలో ప్రధాన అంశమని, దాని నిర్మాణం పట్ల ఇంతవరకు కార్యచరణ లేదన్నారు. తుమ్మడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేసుకొని తరలిస్తే 10,000 కోట్లకు ఎక్కువ కాదని, బడ్జెట్లో కేవలం 52 కోట్లు ప్రతిపాదించారని, ప్రాజెక్ట్ రిపోర్ట్ సరిపోయే విధంగా 52 కోట్లు మాత్రమే ప్రతిపాదించారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి కావలసిన ఏ విధమైనటువంటి బడ్జెట్ పొందుపరచలేదని, ఏ పరిస్థితిలో ఈ ఎన్నికల లోపు ఇది అయ్యే పరిస్థితి లేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మత్తులు వాటి పైన కూడా ఇంతవరకు కార్యాచరణ లేదని, ప్రాణహిత నీటిని వినియోగించుకోలేక రాబోయే కాలంలో ప్రకృతి వైపరీత్యాలు కరువు నెలకొంటే కేవలం ఉత్తర తెలంగాణనే కాదు హైదరాబాద్ నగరానికి కూడా త్రాగునీరు ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏం చేస్తుందో, ఏమి ఆలోచన చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కృష్ణా నది జలాల పైన ఆలోచన చేసి బడ్జెట్ కేటాయింపు చేస్తున్నారని, తప్ప గోదావరి నది ప్రాణహిత నది జలాల వినియోగం సంబంధించి ఉత్తర తెలంగాణ ప్రాంతం తెలంగాణ రాష్ట్రంలో భాగంగా ఉన్నది అనుకుంటున్నారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందన లేకపోవడం ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రాణహిత నది జలాలను ఏ విధంగా వినియోగంలోకి తెచ్చుకోవడంపై ఆలోచన చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో వారు పరుగులు పెట్టిస్తున్నారని, ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని ఏం చేయదలచుకున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన కూడా గోదావరి నది జలాల పైన ఆధారపడి ఉందని, ఏం ప్రక్షాళన చేయబోతున్నారని ప్రశ్నించారు. తుమ్మడిహేట్టి ప్రాణహిత నది జలాల కొరకు 52 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి, కొడంగల్ ఇరిగేషన్ కు 1100 కోట్లు పెట్టారన్నారు. 15 నుండి 16 లక్షల ఎకరాలు గోదావరి నది జలాలపై ఆధారపడిఉన్నాయని, తుమ్మడిహేట్టి బ్యారేజ్ నిర్మాణం సంబంధించి కూడా ప్రభుత్వం దగ్గర ఏలాంటి కార్యచరణ, ఆలోచన లేదన్నారు.

## రాంనూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా సుమన్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ మార్చి 30:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాంనూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ నూతనఅధ్యక్షునిగా అయిత సుమన్ ప్రధాన కార్యదర్శిగా బిడారి సత్తయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొన సాగుతుందని, ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.2029 ఎన్నికల్లో తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి గా కేసీఆర్ రావడం కాయమని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వ ఫైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,పెద్దూరి భరత్,బాలసాని సత్యం, కొప్పుల సురేష్, రామిళ్ళ సనీల్, రంగు తిరుపతి గౌడ్, బిడారి తిరుపతి, పాల్తెపు శ్రీధర్, సంకోజు తిరుమల చారి, కుశ నపెల్లి రవి, సిలివేరి తిరుపతి, బిడారి తిరుపతి, బిడారి మల్లేశం, బిడారి రాజేందర్, కనులే వంశీ, పాల్తేపు రమేష్, మందల ప్రభాకర్, బిడారి అంజయ్య, బిడారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన గుండేటి ప్రీతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 30 :-** బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి భవన్‌లో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి గుండేటి ప్రీతీ తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, రాష్ట్ర మహిళా జాగృతి అధ్యక్షురాలు మారుపల్లి మాధవి ఆధ్వర్యంలో ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గుండేటి ప్రీతీ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత ఉద్యమ స్ఫూర్తి మరియు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ ప్రకటించే ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.అలాగే కవితక్క నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు తెలంగాణ జాగృతిలో చేరి భాగస్వాములు కావాలని, తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ముఖ్యమంత్రిగా కవితక్కను చూడాలని ప్రజలు ఆశిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ జాగృతిలో చేరేందుకు ప్రోత్సహించిన జాగృతి స్టేట్ అధికార ప్రతినిధులు శ్రీకాంత్ గౌడ్, గీతా గౌడ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెలది ఉమా దేవి, సంజీవ్ కుమార్, హరీష్, కావ్య, నర్సయ్య, నరహరి, రాజేష్, సుమలత, విశాలి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి వారసంత వేలం

### -రూ.60.75 లక్షలకు సంఘ రాములు యాదవ్‌కు కాంట్రాక్ట్

**చురకలు విలేకరి ఎండపల్లి, మార్చి 30 :** ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో వారసంత మరియు కూరగాయల వారసంత వేలం నిర్వహించారు. 202627 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన ఆఫ్‌సెట్ ధర రూ.36,59,112గా ఉండగా, మొత్తం 37 మంది సభ్యులు రూ.1,50,000 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంలో సంఘ రాములు యాదవ్ రూ.60,75,000కు కాంట్రాక్ట్ దక్కించుకున్నారు.

# ఐదుగురు నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30 :** గంజాయి సాగు, సరఫరా, విక్రయ కార్యకలాపాలకు పాల్పడిన ఐదుగురు నిందితులకు జిల్లా అదనపు సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ దోషులుగా నిర్ధారించి ఒక్కొక్కరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పును వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులైన సోయం రాజు, పాల రాజ్కుమార్, బొమ్మడి సాయి చంద్, బాల నరేష్, కొలుగూరి సాయిసృజన్లపై 2022 డిసెంబర్ 12న గంజాయి సాగు, సరఫరా, విక్రయ కార్యకలపాలకు పాల్పడినట్లు కేసు నమోదైందని తెలిపారు. ఈ కేసులో ఏ1 నిందితుడైన సోయం రాజు అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన పత్తిచేనులో గంజాయి మొక్కలు సాగు చేసి అవసరమైన వారిని ఫోన్ ద్వారా సంప్రదించి విక్రయించేవాడని తెలిపారు. పాల రాజ్ కుమార్, బొమ్మడి సాయి చంద్, బాల నరేష్, కొలుగూరి సాయిసృజన్లు చెడు వ్యసనాలకు అలవాటు పడి గంజాయి సేవించే వారని, 2022 డిసెంబర్ 12న జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులకు పట్టుబడగా వారి వద్ద నుండి 1250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నిందితులను కోర్టులో హాజరు పర్చగా వారిపై నేరం రుజువు కావడంతో సోమవారం న్యాయమూర్తి ఎస్.నారాయణ నిందితులకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన ఎస్ఐ చిరంజీవి, పిపి నర్సయ్య, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు హరీష్, రాజు నాయక్, కిరణ్లను ఎస్పీఅభినందించారు.

## సీతారామస్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి




**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 30:** బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో జరుగుతున్న జాతరోత్సవాల్లో భాగంగా సోమవారం సీతారామస్వామి వారిని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీవన్రెడ్డికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మసర్తి రమేష్, మాజీ వైస్ ఎంపిపి లక్ష్మణ్ రావు, నాయకులు చేర్పూరి సుభాష్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 30:** డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ కాలనీవాసులతో కలసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో మురికి కాలువ నీరు నిల్వ ఉండడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ జరగకపోవడంతో చెత్త పేరుకపోయి దుర్గంధం వెదజల్లుతుందని, కాలనీలో వీధి దీపాలు లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, తాగునీరు సరిగా లేదని పేర్కొన్నారు. ఇప్పటి కైనా మున్సిపల్ యంత్రాంగం 99 రోజుల ప్రణాళికలో భాగంగా నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, అక్కడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## జాతీయ అవార్డు అందుకున్న శ్రీనివాస్




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 30 :** పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో జగిత్యాల జిల్లాకు చెందిన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికై ఈ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణమన్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీనివాస్ ను జగిత్యాల డివైఎస్ఓ డాక్టర్ రవి కుమార్, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్, జనార్దన్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు, పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, అశోక్, ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్, పీడీ లు కృష్ణ ప్రసాద్, లక్ష్మి రాం నాయక్, సీనియర్ కరాటే మాస్టర్ లు మరిపెల్లి లింగయ్య, ఆనంతుల అభినందించారు.

## జగిత్యాల ఎస్టీ హాస్టల్లో అమానుష ఘటన

**-విద్యార్థులను చీపిరితో కొట్టిన కామాటి**

**-కామాటిని విధులనుంచి సస్పెండ్ చేసిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్లో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్లో పనిచేస్తున్న కామాటి శ్రీనివాస్, విద్యార్థులను చీపిరితో కొడుతూ వేధింపులకు గురి చేస్తున్నాడన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగించాయి. కూరగాయలు కోసే పనిలో ఉన్న అతడు ప్రతిరోజూ మద్యం మత్తులో విధులకు. హాజరవుతూ, చిన్నారులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని సమాచారం. కేవలం 10 ఏళ్ల వయస్సు గల విద్యార్థులను కూడా చితకబాదుతున్నాడన్న విషయం కలవరపెడుతోంది. తాళ్ల ధర్మారం నుంచి డిప్యూటేషన్ పై వచ్చిన శ్రీనివాస్ గత నాలుగు నెలలుగా ఇదే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది. పలుమార్లు వార్డెన్ మందలించినా అతని తీరు మారకపోవడంతో, చివరకు ఎస్సీ వెల్ఫేర్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, పూర్తి స్థాయి విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఎసీ హాస్టల్ కామాటి శ్రీనివాస్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# నాకు చదువుకోవాలని ఉంది సార్..

**-నా సమస్యను పరిష్కరించాలని ...కలెక్టర్ ను కోరిన విద్యార్థిని**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30 :** నాకు చదువుకోవాలని ఉంది సార్.. మీరే తన సమస్యను పరిష్కరించాలని గ్రీష్మ అనే 7వ తరగతి బాలిక తన కుటుంబ పరిస్థితులను వివరించి సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి లో అధికారుల ఆవేదన వ్యక్తం చేసింది. అమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో, ఇంటి బాధ్యతలన్నీ తన భుజాలపై పడిపోయాయని, దీంతో సరిగ్గా పాఠశాలకు హాజరు కాలేకపోయానని ఆమె వాపోయింది. ఇంతకు ముందు చదివిన ప్రభుత్వ పాఠశాల నుంచి టీసీ ఆలస్యంగా రావడంతో, ఇంటి దగ్గర ఉన్న మరో ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయడానికి నిరాకరించారని తెలిపింది. ఇదిలా ఉండగా పరీక్షలు దగ్గర పడుతున్నాయని,తనకు చదువుకోవాలనే ఆసక్తి ఉందని గ్రీష్మ అభ్యర్థించింది. ఎలాగైనా తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని కలెక్టర్‌ను వేడుకుంది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

### కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా

# వీటి స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం

**-ఇచ్చిన వివెల్టీ పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని తీర్మానం, మున్సిపల్ ముందు ధర్నా**

**-కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక డిమాండ్**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, మార్చి,30 :** కోరుట్ల పట్టణానికి ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన గడి బురుజుల స్థలాలను రక్షించేందుకు అవసరమైతే ఉద్యమాలు చేపడతామని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. గడి బురుజుల స్థలాలను ఆక్రమించి అమ్మకాలు చేయాలని చూస్తున్న రియాల్టర్లు, వారికి సహకరిస్తున్న రాజకీయ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు.సోమవారం కోరుట్ల ముదిరాజ్ సంఘ భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ముందు గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ గడి బురుజులు చాళక్యుల కాలం నాటి చారిత్రాత్మక సంపద అని, ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన కోనేరు బురుజులు మరియు వాటి స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై ఉందన్నారు.ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా ఉన్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామ కంఠ,ఆబాది స్థలాలకు పట్టాదారులమని చెప్పి అమ్మకాలు చేస్తున్నవారి మాటలను ప్రజలు, పాలకులు నమ్మవద్దని సూచించారు.ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలపై పర్మిషన్లు ఇవ్వకుండా నిషేధం విధించిన ప్రభుత్వం,పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియాల్టర్లు ఈ ప్రక్రియ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దసరా ఉత్సవాల సందర్భంగా కోరుట్ల ప్రజలు ఎంతో పవిత్రంగా గడి స్థలాలలో జరుపుకునే విజయదశమి సందర్భంగా మహిశాసుర వధ కార్యక్రమం కూడా ఇవే స్థలాలలో జరుగుతుందని తెలిపారు.ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ స్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఇచ్చిన వివెల్టీలను వెంటనే రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు.లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో వివెల్టీ పర్మిషన్లు ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని, వివెల్టీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్,ఎం.డి.ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్,చింత భూమేశ్వర్,న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు,సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్,బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు,ఎన్‌హెచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్,టిడిపి నాయకులు పోతని సత్యం,వివిధ సంఘాల నాయకులు ముజిబూర్ రెహమాన్,ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం,రాజు,మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**



**చురకలు ప్రతినిధి కొరుట్ల, మార్చ్ ,30 :**రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో లారీ,ఐచర్ ఇతర భారీవాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ఈ ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు,ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని అన్నారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని,అలాంటి సంఘటనల వల్ల కుటుంబా లకు తీరని నష్టం కలుగు తుందని చెప్పారు.ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతం గా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు .రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్‌తో లారీలు, ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా లారీలు,వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కొరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్,లారీ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు,ప్రజాప్రతి నిధులు, లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 30 :** నిరుపేదలు మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్ని బాబులు కలిసి కార్యాలయంలో పంపించేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వంగ గిరిధర్ రెడ్డి,ఎస్ కే సాహెబ్,నంది కిషన్,వంగ శ్రీకాంత్ రెడ్డి,ద్యాగం నారాయణ,గంట వెంకటేష్,గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్,మిరియాల కార్ చందు తదితరులు పాల్గొన్నారు.అల్మాస్ పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులపంపిణి కార్యక్రమం గ్రామ సర్పంచ్ నాగెళ్ళి వెంకట్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 1.సిరిసిల్ల సురేష్ 15000,2. నేరెళ్ల దివ్య 60000,3.సింగరేణి మల్లేశం 30500,4.తలారి లచయ్య 20000రూపాయల చెక్కులని అందించటం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సొనవేని రాజయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెట్టిపల్లి బాలయ్య,మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేషన్ వూచ్చిడి పవన్ రెడ్డి,ఉప సర్పంచ్ కొర్రీ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిసిల్ల సురేష్,పోరెడ్డి చంద్రరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

**-బిల్లుచెల్లించండి మాజీసర్పంచ్ లను ఆదుకోండి**

**-అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (30) :** బిల్లుచెల్లించండి మాజీ సర్పంచ్‌లను ఆదుకోండి అనీ కోరుతు అసెంబ్లీ ముట్టడి తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల పోరం పిలుపు మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల మాజీ సర్పంచ్‌లు తమకు సర్పంచ్‌గా గ్రామంలో చెసిన అభివృద్ధి బిల్లులను ప్రభుత్వం ఇవ్వకపోవటంతో సోమవారం అసెంబ్లీ ని ముట్టడి చెసెందుకు వెళ్ళకుండా ఉండేందు ఇబ్రహింపట్నం ఎస్ఐ నవిన్ కుమార్ మాజీ సర్పంచ్ లను ముదస్తు అరెస్ట్ చేసి స్వంత పుచికత్ పైన వదిలేశారు.ఇక్కడ నెమురి సత్యనారాయణ, అరెళ్ళ రాజగౌడ్,గుంటి దెవయ్య,దోంతుల తుక్కరాంలు ఉన్నారు.

## కోరుట్ల బార్‌అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీగా అడ్వకేట్ ఫసియుద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి, కొరుట్ల,మార్చి 30 :** కొరుట్ల బార్ అసోసియేషన్ 2026--2027 సంవత్సరానికి అడ్వకేట్ ఫసియుద్దీన్ కల్చరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ మోహమ్మద్ ముబీన్ పాషా పర్యవేక్షించగా,ఎలక్షన్ ఆఫీసర్లుగా గోసికొండ సురేష్, సూర్యనారాయణ వ్యవహరించారు.ఈ సందర్భంగా అడ్వకేట్ ఫసియుద్దీన్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న బార్ అసోసియేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కల్చరల్ సెక్రటరీగా ఇది వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) విజయమని తెలిపారు.మిగిలిన పదవుల ఎన్నికలు ఏప్రిల్ 4న నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గాయపడిన యువకుడికి అండగా నిలిచిన ప్రజాప్రతినిధి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని)మార్చి 30 :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్‌కు చెందిన యువకుడు ఆకాష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి, కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో బోయిన్ పేట్ 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి బాధితుడిని పరామర్శించి, తన మిత్రుల సహకారంతో సేకరించిన రూ.21,000 ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.



**మానవత్వానికి నిదర్శనం**

ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా చికిత్స అందించి సహకరించిన కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ భరత్ రెడ్డి కి, అలాగే బోయిన్ పేట్ యువతకు మరియు తన మిత్రులకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**ప్రజల ప్రశంసలు**

గతంలో కూడా బోయిన్ పేట్‌లో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ముందుండి సహాయం అందిస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న కౌన్సిలర్ శ్రీలత క్రాంతి సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్న ప్రజాప్రతినిధిగా ఆమె నిలుస్తున్నారని బోయిన్ పేట్ వాసులు పేర్కొన్నారు.

# ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ఛాన్సే లేదు

**-ప్రజలు అడగకముందే పనిచేస్తున్న పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**
**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 30 :** రాష్ట్రంలో ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆరెల్లి రవళి సాయి పవిత్ర మహేష్ చిన్న సుజాత సంజీవరెడ్డి, అక్క పెల్లి గ్రామంలో మందాటి సంగీత తిరుపతియాదవ్ మందాటి భార్గవి అన్వేష్ యాదవ్ జిన్నారాజేశ్వరి మైసయ్య,రాచర్ల బొప్పాపూర్‌లో నారాయణ పద్మ భర్త సంతోష్‌ల నూతన గృహాలను ఏఎంసి చైర్మన్ షేక్ సబేర బేగం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గ్రామ సర్పంచ్‌లు బాపురెడ్డి మాదాసు స్రవంతి బాబు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భం గా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు రైస్ మిల్లులు పెట్రోల్ బంకులు సూపర్ మార్కెట్లు బస్సులు వివిధ పరిశ్రమలను నేల కోల్పుతున్నాడని వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రజలు అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి నేడు ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ గురించి నోరు తెరిచే ప్రశ్నే లేదని అసెంబ్లీ మనం చూస్తున్నామన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులుగాని సంక్షేమ పథకాలను గాని అమలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా ఇండ్లులేని నిరుపేదల కోసం నియోజకవర్గానికి 3700ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని సిరిసిల్ల నియోజకవర్గంలో ఈ నెలాఖరు వరకు 1000 ఇందిరమ్మ ఇళ్ళను ప్రారభించుకోబోతున్నామన్నారు, రెండవ విడత కూడా నియోజకవర్గానికి 3700ఇందిరమ్మ ఇల్లు మంజూర య్యాయని అని ఆయన చెప్పారు, పేదలను అక్కున చేర్చుకొని గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పేదల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు,రైతన్నలను గీతన్నలను నేతన్నలను మహిళలను మైనార్టీలను 10 సంవత్సరాల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ గ్రామంలో కూడా పేదవాడికి ఇల్లు కట్టించిన పాపాన పోలేదని విమర్శించారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయడం జరిగింది రాజన్నపేట గ్రామం లో 17 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆశీర్వాదం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే చెబుతుందో అదే చేస్తుంది అదే కాంగ్రెస్ నైజం అన్నారు, టిఆర్ఎస్ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు ఇస్తుందని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నన్నారు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరోగ్యశ్రీ కింద పేదలు తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం పదిలక్షల వరకు పెంచడం జరిగిందని ఆరోగ్యం బాగు చేసుకోవడానికి నిరుపేదలకు సీఎంఆర్ ఫ్ సహాయనిది కింద ఆర్థిక సాయం చేస్తుందని అంతేకాకుండా పెన్షన్లను వచ్చే నెల నుంచి పెంచి ఇవ్వనున్నదని రైతులు పండించిన తమ పంటలను దళారులకు అమ్మకుండా మోసపో కుండా నేరుగా అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వల్లే మేము ఇల్లు కట్టుకోగలిగినామని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ చేపూరిరాజేశం వంగ గిరిధర్ రెడ్డి కొండాపురం శ్రీనివాస్ రెడ్డి మర్రి శ్రీనివాస్‌రెడ్డి పాతూరి భూపాల్ రెడ్డిబండారి బాల్రెడ్డి గుర్రపు రాములు కటికే రవి జంకె లచ్చిరెడ్డి జంకె జనార్దన్ రెడ్డి మందాటి దేవేందర్ యాదవ్ గణపతి నాయక్ గ్రామ శాఖల అధ్యక్షులు భూమిరెడ్డి పద్మా రెడ్డి మండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ జనార్ధన్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# వివాహం చేసుకుంటున్న ప్రతి ఆడబిడ్డకు నూతన వస్త్రాల పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 30 :**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామశీ ఓమౌజయ ప్రజ్ఞాన క్షేత్రం వారు వివాహం చేసుకుంటున్న ప్రతి ఆడబిడ్డకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తామని ఓమౌ జయః ఆశ్రమ సిద్ధి తెలిపారు ,దీనిలో భాగంగా గ్రామానికి చెందిన చికోటి శైలజ, పత్రి శైలజలకు సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. క్షేత్రమ్ నిర్వకులు సిద్ధ మాట్లాడుతూ.. లోకకళ్యాణార్థం ఓమౌజయ మహా గురువు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని దానిలో భాగంగా ఆడపడుచులకు ఓమౌజయ ఏకోపాసన మహాధర్మం తరపున నూతన వస్త్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.



## రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,మార్చి 30 :** బడుగు బలహీన వర్గాల ఆత్మ భారత రాజ్యాంగమని దాని పరిరక్షణకు అందరం పాటుపడదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ఏప్రిల్ ఐదోతేదీన ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్బులో రాజ్యాంగ పరిరక్షణ వేదికను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయనున్నామని దీనికి మేధావులు, సామాజిక కార్యకర్తలు,బహుజన సంఘాల నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.ఇక్కడ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు బండారి బాల్‌రెడ్డి, పసుల కృష్ణ, నంది కిషన్, మెండె శ్రీనివాస్ యాదవ్ ,సిరిపురం మహేందర్,ఖానాపురం లక్ష్మణ్ మాదిగ,సాహెద్,దండు శ్రీనివాస్ ముదిరాజ్, కంచర్ల రాజు,సింగారం దేవరాజు,ఎడ్ల రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఏకాంతసేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి.ఈనెల 25న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సోమవారం సాయంత్రం ఏకాంత సేవతో పూర్తయినట్లు అర్చకులు శ్రీనివాస్ ఆచారి వేణుగోపాల్ చారి ప్రకటించారు స్వామి వారి ఊరేగింపు పెద్ద రథం పైన శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెద్ద రథం యాత్ర కొనసాగింది మధ్యాహ్నం మూడు గంటలకు వ్రత పుణ్యా వచనం హోమం వ్రతబలి జరిగింది అనంతరం మహా పూర్ణాహుతి చక్రస్నానం నాగవల్లి పుష్పయాగం దేవతా ఉద్వాసన గ్రామ బలి హనుమాన్ లిదేవాలయం వరకు వెళ్లి గ్రామ బలిని పూర్తి చేశారు అనంతరం సప్తావరణ పూజ ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ మోతె లక్ష్మారెడ్డి. సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య అన్నారు.భారీ ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వామికి స్వాగతం పలికి ఆలయం వరకు భజనలు సంకీర్తనలతో వచ్చారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు రథోత్సవంలో పాల్గొని భజనలు చేశారు అన్నదాన కార్యక్రమాన్ని పొన్నాల రాములు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సబేర బేగం గౌస్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న మున్సిపల్ ఉద్యోగిపై చర్యలు తీసుకోండి

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 30 :** జగిత్యాల పట్టణంలోని చింతకుంట వాడకు చెందిన బాలే సౌందర్య తమను బాలే మారుతి అనే మున్సిపల్ ఉద్యోగి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది.తమ పెద్దనాన్న కొడుకైన బాలే మారుతి మున్సిపల్ లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడని, జెసిబితో తమ ఇల్లును కూల్చివేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపింది. 15 ఫీట్ల రోడ్డు పెట్టుకొని కారు తన ఇంటి ముందు ఆగేలా ఉండాలని అంటున్నాడని,మున్సిపల్ సంబంధించిన జెసిబి, ట్రాక్టర్ తో మోరం, ఇసుక అక్రమంగా తన ఇంటి నిర్మాణానికి తరలిస్తున్నాడని అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసిన ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,చూపించిన ఫోటోలు పాతవి అంటూ కొట్టి పారేస్తున్నారని, బాలే మారుతి పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు పేర్కొంది.

# సమస్యలు ఆలకించి..తక్షణ పరిష్కారానికి ఆదేశించి..

**-ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**
**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**
**-ప్రజావాణి ఫిర్యాదులు 225**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 30 :** ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారంకోసం ప్రజావాణికి వస్తారని ,ఫిర్యాదులపై ఆయాశాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయి.సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు పలు అధికారులు పాల్గొన్నారు.

# మెనూ కచ్చితంగా పాటించాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

**-ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, మార్చి 30 :** విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్లో ఆహార సామగ్రి,కోడి గుడ్లు, కూరగాయలు,విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు,తరగతి, వసతి గదులను పరిశీలించారు.మెనూ ప్రకారం చికెన్,మటన్,కోడిగుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు.ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు.పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవు తుండగా,కలెక్టర్ వారితో మాట్లాడి..పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధ పెట్టాలని,ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.తాము అనుకున్న ఉద్యోగాలు,ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరిమఅగ్రవాల్ ఆకాంక్షించారు.

# కౌశిక్..తీరు మార్చుకో..

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 30 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన తీరును వెంటనే మార్చుకోవాలని కాంగ్రెస్ నేత, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుతో హుజురాబాద్ కు చెడ్డ పేరు వస్తోందని, హుజురాబాద్ పేరును ఆయన బదనాం చేయడమే కాక.. ప్రజలంతా సిగ్గుతో తలదించుకునే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు సోషల్ మీడియాలో హైలెట్ కావడానికి పాకులాడుతున్నారని, నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదని అందరితో వివాదాలకు దిగుతున్నారని విమర్శించారు. సాక్షాత్తు అసెంబ్లీలో సీనియర్ నేత కడియం శ్రీహరి పై ఆయన ప్రవర్తన అమానుషంగా ఉందని అన్నారు. దళిత నేత పట్ల ప్రవర్తించాల్సిన పద్ధతేనా అని ఆయన ప్రశ్నించారు. గతంలోనూ ఎమ్మెల్యే గాంధీతో గొడవ పెట్టుకున్నారని గుర్తు చేశారు. హుజురాబాద్ లోను ఇప్పటికీ అనేకసార్లు వివాదాలు సృష్టించారని సమ్మక్క సారలమ్మ జాతరలోనూ ఘర్షణ వాతావరణం సృష్టించి భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. ఇక ప్రజలకు ఓపిక నశించిందని, అసెంబ్లీలో కూడా ఆయనపై ఎథిక్స్ కమిటీ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కౌశిక్ వ్యవహారం పట్ల సీరియస్ గా ఉన్నారని, దళిత నేతలను అవమానించిన అంశంపై ఆయనపై కఠిన చర్యలు ఉంటాయని, ఇకపై బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఆయనను వెనుకేసుకు రావద్దని, ఇది వారి పార్టీకి కూడా తీవ్రంగా నష్టం చేస్తుందని ప్రణవ్ స్పష్టం చేశారు.

# జర్నలిస్ట్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతికి హాజరైన బిజెపి నేత



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 30 :** సీనియర్ పాత్రికేయులు తిరునగరి ఆంజనేయస్వామి, హాన్స్ ఇండియా స్టాఫ్ రిపోర్టర్ తిరునగరి వెంకటేశ్వర స్వామి, విశ్రాంత ఉపాధ్యాయుడు తిరునగరి రమేష్ కుమార్ ల మాతృమూర్తి తిరునగరి శేషమ్మ ప్రథమ వర్ధంతి సోమవారం కరీంనగర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, సీనియర్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి, సుధాకర్ తదితరులు హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

# విద్యుత్ ఘాతంతో రైతు జిల్లా కార్యదర్శిమృతి

**-వీర్నపల్లిలో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 30 :** విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విశాదకర సంఘటన వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన జంగం అంజయ్య (54) సిపిఐ ఏంఏల్ జనశక్తి పార్టీలో మిలిటెంట్ గా పని చేశారు అనంతరం పోలీసులకు లొంగిపోయారు అనంతరం సిపిఐ రైతు విభాగం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు.స్థానికంగా వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, సోమవారం మధ్యాహ్నము పంట పొలానికి వెళ్లి అంజయ్య ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యాడని కొందరు అంటుండగా మరికొందరు గుండెపోటు తో విద్యుత్ వైర్ పై పడిపోయి మరణించి ఉండవచ్చునని మరికొందరు అంటున్నారు అటుగా వెళ్లిన రైతులు కొన ఊపిరితో ఉండడాన్ని గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు, అప్పటి కే అంజయ్య మృతి చెంది ఉన్నట్లు 108 సిబ్బంది నిర్ధారించారు, మృతుడికి భార్య పుష్పలత ఒక కుమారుడు జీవన్, కుమార్తెలు మౌనిక అన్నపూర్ణ అనిత లున్నారు,, మృతదేహాన్ని చూసి భార్య కూతుర్లు బంధుమిత్రులు శోక సముద్రమయ్యారు. దీంతో వీర్నపల్లి మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది,సౌత్ ఆఫ్రికా నుండి వచ్చేదాక,,,,,, సౌత్ ఆఫ్రికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న ఏకైక కుమారుడు జీవన్ తండ్రి అంజయ్య మరణించిన విషయం తెలుసుకొని వీర్నపల్లికి బుధవారం వచ్చేదాకా మృతదేహాన్ని ఫ్రీజర్ లో భద్రపరచనున్నట్లు బంధుమిత్రులు తెలిపారు, వీర్నపల్లి ఎస్సై లక్ష్మణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు,



## కరీంనగర్ ఆర్.టి.సి బస్ స్టాండ్ పరిసరాల్లో

# సిసి కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు

**-ఏసీపీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన - టౌన్ ఏసీపీ వెంకటస్వామి**



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, మార్చి 30 :** కరీంనగర్ ఆర్.టి.సి బస్ స్టాండ్ ప్రాంతంలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ద్విచక్ర వాహనాల దొంగతనాల నివారణకు పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ మేరకు దొంగతనాలకు తావులేకుండా ఉండేలా బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించారు. సోమవారం కరీంనగర్ టౌన్ ఏసీపీ మరియు వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ ప్రత్యక్షంగా బస్ స్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించి, భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు.వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించి, కెమెరాలు అమర్చాల్సిన పాయింట్లను గుర్తించారు. బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు కనిపెట్టేలా 24 గంటల నిఘాను ఏర్పాటు చేయడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం అని ఏసీపీ తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను సురక్షితమైన ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని, పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. బస్ స్టాండ్ వచ్చే ప్రయాణికుల రక్షణ మరియు వాహనాల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, త్వరలోనే ఈ నిఘా వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.



# తొలి బడ్జెట్ ప్రవేశపెట్టిన కొత్త కార్యవర్గం

**-రూ.40 కోట్ల బడ్జెట్కు మున్సిపాలిటీ ఆమోదం**

**-రూ. 20 కోట్ల గ్రాంట్లు**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 30 :** ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో ఎన్నికైన హుజురాబాద్ మునిసిపల్ కార్యవర్గం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.40 కోట్ల బడ్జెట్ను సోమవారం ప్రవేశపెట్టి ఆమోదించింది. మున్సిపల్ ల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అధ్యక్షతన సమావేశం జరగగా కౌన్సిలర్లు అధికారులు హాజరయ్యారు. ఇందులో మున్సిపాలిటీకి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం, గ్రాంట్ల రూపంలో వచ్చే నిధులు, అలాగే వ్యయాలను, ఖర్చులను చూపించారు. రూ.3.30 కోట్ల ఆదాయం ఆస్తిపన్ను ద్వారా, రూ.65 లక్షల ఆదాయం స్టాంప్ డ్యూటీ ద్వారా, రూ.78.70 లక్షల ఆదాయం కిరాయిల ద్వారా, సుమారు ఐదు కోట్లు భవన నిర్మాణపు అనుమతుల ద్వారా అలాగే ఎల్ ఆర్ ఎస్ ద్వారా, రూ.56.50 లక్షలు బజార్ వేలం ట్రేడ్ లైసెన్సుల ద్వారా రూ.79.50 నల్లా పన్నుల ద్వారా, డిపాజిట్ల ద్వారా రూ.20 లక్షలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు రూ.19.45 లక్షలు బడ్జెట్లో ఆదాయంగా చూపించారు. అలాగే వ్యయాలకు సంబంధించి పారిశుద్ధ్య ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు రూ.3.70 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.2.12 కోట్లు, వీధి దీపాల నిర్వహణకు రూ. 1.08 కోట్లు, హరితహారానికి రూ.1.10 కోట్లు స్లం ఏరియా ల నిర్వహణకు రూ.49 లక్షలు నీటి సరఫరా నిర్వహణకు రూ 28.50 లక్షలు పండగల నిర్వహణకు రూ.కోటి 25 లక్షలు, వార్డుల్లో అభివృద్ధి పనులకు కోటి రూపాయలు డిపాజిట్ ల వ్యయం రూ.20 లక్షలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సుమారు రూ.20 కోట్లకు వ్యయాన్ని చూపించారు.

**కోతుల బెడద నివారణకు చర్యలు**

బడ్జెట్లో కోతుల బెడద నివారణకు నిధులను కేటాయించారు.హుజురాబాద్ ప్రజలు చాలాకాలంగా కోతుల బెడదను ఎదుర్కొంటున్నారు. ఇందుకు గాను రూ4లక్షలు బడ్జెట్లో కేటాయించారు. నూతనంగా రోడ్ల నిర్మాణానికి రూ.7.50కోట్లు కేటాయిస్తూ తీర్మానించారు.మురికి కాలువల నిర్మాణానికి రూ 6 కోట్ల నిధులుకేటాయిస్తూ తీర్మానించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కాల పరిమితిని మరో ఏడాది పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.రంజాన్ ఏర్పాట్లకు రూ.3.50లక్షలను కాంట్రాక్టర్కు చెల్లించేందుకు తీర్మానించారు. తై బజార్ వేలానికి సంబంధించి భూమ్ రామకృష్ణ కాంట్రాక్టర్ను ఆమోదిస్తూ తీర్మానించారు. ఆయన రూ.24.21 లక్షలకు టెండర్ వేశారు.

# కోల్ బెల్ట్‌లో కళాకారులకు కొదవలేదు

**-ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్‌చందర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మార్చి 30 :** కళాకారులు చరిత్ర, సంస్కృతి-సాంప్రదాయాలను ముందు తరాలకు అందించే వారధులని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్,రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరై విభిన్న రంగాలలో విశేష సేవలందిస్తున్న ఎంపిక చేయబడిన ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ కళలు,సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తాయని అన్నారు. మన ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, పలు కళలలో నిష్ణాతులైన జాతీయ, అంతర్జాతీయ స్థాయి కళాకారులు మన పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నారన్నారు. శాస్త్రీయ సంగీతం,నృత్యాలు సంస్కారవంతంగా ఉంటాయని,వాటిపట్ల ఆసక్తి కలిగేలా కళాకారులను,పిల్లలను ప్రోత్సహించాలన్నారు.మేయర్ మహంకాళిస్వామి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం నిర్వహించిన తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచి,ఉద్యమంలో భాగస్వాముల ను చేయడంలో కళాకారుల ఆట,పాట, మాట కీలకభూమిక పోషించాయన్నారు.ఈ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని,వారి ప్రదర్శనలకు వేదికలేక దాదాపు ఇరవై,ఇరవై ఐదు సంవత్సరాలుగా కళాకారులు ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌ను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2004లో నాటి మున్సిపల్ చైర్మన్ దివంగత బడికెల రాజలింగం హయాంలో కళాభవన్ నిర్మాణానికి బీజం పడినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదన్నారు.ఈ ప్రాంతంలో కళాభవన్ నిర్మించాలన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంకల్పంతో రెండు సంవత్సరాలలో అధునాతన కళాభవన్ ను నిర్మించి కళాకారులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ వచ్చాయన్నారు. ఖాళీ అవుతున్న రామగుండం, గోదావరిఖని నగరాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి చేస్తున్నారని, 800 మెగావాట్ల కొత్త పవర్ ప్రాజెక్టు కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. వేలకోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి, రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు ప్రజలంతా సహకరించాలని కోరారు.పారిశ్రామిక ప్రాంతానికి చుట్టూతా ఉన్న పరిశ్రమలతో నగరం కాలుష్యమయంగా మారుతోందని, ఆ కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛ రామగుండంగా మార్చడం కోసంమొక్కలు నాటాలన్నారు.మన ఇల్లును శుభ్రంగా ఉంచుకున్నట్లు నగరాన్ని కూడా స్వచ్ఛం గా ఉంచాలని పిలుపు నిచ్చారు.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి,జాతీయ, అంతర్జాతీయ స్థాయికెదిగిన సంకె రాజేష్ మన ప్రాంతంలో విభిన్న రంగాలలో రాణిస్తున్న ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలు ప్రదానం చేయడంకోసంఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షులు సంకె రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు దాసరి సాంబమూర్తి, చక్రపాణి, ఏఆర్ ఏసీపీ చల్లా ప్రతాప్, సాంస్కృతికసారథి రాష్ట్ర సలహా మండలి సభ్యులు అంతడ్పుల నాగరాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి, ఎన్పిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, సినీ నిర్మాత, దర్శకులు నరేష్ వర్మ, ఆర్జీ వన్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్,మేజిక్ రాజా,దయా నర్సింగ్, చంద్రపాల్,చీకటి అంజయ్య,గజెల్లి రాజలింగు,పెద్దుల్ల శ్రీనివాస్,తూము నర్సయ్య,పలు జిల్లాలకు చెందిన పురస్కార,అవార్డు గ్రహీతలు పాల్గొనగా, కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

# సహకార సంఘ సర్వసభ్య సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మర్చి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సర్వసభ్య సమావేశం సోమవారం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అఫీషియల్ పిఐసి ఇంచార్జ్ మహమ్మద్ నిజాముద్దీన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సంఘ సంవత్సర లావాదేవీల గురించి మరియు ఇతర అంశాలపై చర్చించారు.సంఘం అభివృద్ధికి రైతులు సహకారాన్ని అందిచాలన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మంత్రి సతీష్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేర్చకుంటే చీకట్లోకి రాష్ట్రం

**-యాజమాన్యానికి ఆర్టిజన్ల హెచ్చరిక**

**-ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మెకు సన్నద్ధం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 30 :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఆన్ మ్యాన్, మీటర్ రీడర్ల సమస్యల పట్ల విద్యుత్ యాజమాన్యం ప్రదర్శిస్తున్న ఉదాసీన వైఖరిపై కార్మిక లోకం భగ్గుమంటూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేశారు. గత మార్చి 26న నిర్వహించిన ఒక రోజు ధర్నాకు యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో కార్మికులు మరోసారి భారీ నిరసన కార్యక్రమం చేపట్టరు. ఈ సందర్భంగా ఆర్టిజన్ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్ మాట్లాడుతూ యాజమాన్యం తమ డిమాండ్లను వెంటనే అంగీకరించని యెడల ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు వంట-వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అప్పటికి కూడా స్పందనలేని పక్షంలో ఏప్రిల్ 8 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని యాజమాన్యానికి అల్టిమేటం జారీ చేశారు.ప్రధానంగా ఆర్టిజన్ల స్టాండింగ్ ఆర్డర్‌ను తక్షణమే రద్దు చేసి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని,ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి వారిని విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్లు,మిగిలిన పీస్ రేటు కార్మికులకు పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈధర్నా కార్యక్రమంలో ఆర్టిజన్లు, ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్లు, పీస్ రేటు కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేయగా అన్ని యూనియన్ల నాయకులు సంఘీభావం ప్రకటించారు.

# బాలికలకు హెపివి వ్యాక్సిన్ పంపిణీ




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెపివి వ్యాక్సిన్ ను సోమవారం 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు అందించారు.గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ నరేంద్ర పెర్కొన్నారు.14 మంది అర్హులైన పిల్లలకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి వనజ తెలిపారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ ఓ విజయభాస్కర్, హెచ్ ఈఓ కృపాకర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, సుపర్ వైజర్ సుశీల, ల్యాబ్ టెక్నిషన్ నరేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్, పూలే అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు విలేకరి,జగిత్యాల మార్చి 30 :** సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి లూసియాన యూనివర్సిటీ (అమెరికా) ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు అలాగే పూలే ఇంటర్నేషనల్ అవార్డు మరియు ఇతర ఇంటర్నేషనల్ జనరల్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఎంపికైన అభ్యర్థులకు అవార్డులను ఏప్రిల్ 19 తేదిన (మహారాష్ట్ర) పూణేలో యూనివర్సిటీ అధికారులచే అందిస్తారని తెలిపారు. దరఖాస్తులు ఏప్రిల్ 10వ తేదీ వరకు స్వీకరించినట్లు తెలిపారు దరఖాస్తు చేసుకునేవారు 94913 22556 వాట్సాప్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులంటే ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకు..?

**-ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వం గాలికి వదిలేసింది**

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 30 :** ఎస్సీ, ఎస్టీ విద్యార్థులంటే ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్లో విద్యార్థుల చితకబాదడం, చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. జగిత్యాల ఎస్టీ హాస్టల్ ఘటన వారం రోజుల క్రితం జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్లో కామాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాత్రి పడుకున్న విద్యార్థులను చీపురుతో చితకబాదడాన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన వారం రోజుల క్రితం జరిగిందని దాన్ని దాచే ప్రయత్నం చేశారని, అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించిందని, ఈ సంఘటనపై ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలో గత రెండేళ్లలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సహా 126 మంది విద్యార్థులు మృతి చెందారని, వీరిలో 54 మంది బాలికలు, 72 మంది బాలురు ఉన్నారని, నాణ్యమైన ఆహారం లేకపోవడం, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ లోపాలే కారణమని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలె సిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. దళిత, ఆదివాసుల పదవులు ఇచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణం వద్దు




**-హుజురాబాద్ మునిసిపాలిటీ తీర్మానం**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 30 :**

హుజురాబాద్ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బడ్జెట్ను ఆమోదించడంతోపాటు మరికొన్ని పనులకు,నిధుల విడుదలకు తీర్మానాలు చేశారు. అలాగే అతి ముఖ్యమైన ప్రభుత్వం సిరిస పల్లి గ్రామ శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు చేయాలని మున్సిపాలిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. డంపింగ్ యార్డ్ నిర్మాణ రద్దు చేయాలంటూ గత కొద్ది రోజులుగా ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ విషయం పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీ లో ప్రస్తావించారు. కాంగ్రెస్నేత వొడితల ప్రణవ్ తాను సీఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. డంపింగ్యార్డ్ నిర్మాణాన్ని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సోమవారం బిజెపి నేతలు ఆందోళన నిర్వహించారు. పాత్రికేయులు కూడా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని సంఘీభావం తెలిపారు.





# కమనీయం వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామం లో ప్రతి సవత్సరం వార్షికంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. సోమవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఎర్పాట్లు చేయగా అర్చకులు చక్రపాణి మాదవచార్యులు ,డింగిరి లక్ష్మణ మూర్తి చార్యులు,డింగిరి కృష్ణ చార్యులు కరకములచే స్వామి వారి కళ్యాణం జరిగింది. ముడు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యాణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి చేశారు. అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజాబజంత్రిలతో ఎదుర్కొంటు వేద మంత్రో చరణ మధ్య స్వామి వారిని కల్యాణ మండపం లో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యణం నిర్వహించారు. కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్నారు. దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. అలయం లో కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక పుజలు నిర్వహించి కళ్యణం లో పాల్గొన్నారు. అలయం వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. సర్పంచ్ బండి రాజేష్,ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్, అలయకమిటీ చైర్మన్ తైదపెల్లి రాజు, ఉపధ్యక్షుడు వనతడుపుల రాజేష్,మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్, మాజీ ఎంపిపి లు నెరెళ్ళ దేవేంధర్, జాజల భీమేశ్వరి, మాదం రాజేంధర్,ఓడ్డెం శ్రీనివాస్, గడ్డం పురుషోత్తం,గుడురు రాజగంగారాం, చౌటుప్పలి శ్రీనివాస్ ,చుక్కబోట్ల సుమన్ ,సిలివేరి సురేందర్, సురకంటి లింగరెడ్డి, మంతె రాజేష్ మహిళలు పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణకు

# సీసీ కెమెరాలు కీలకం



**-ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం**

**-మెట్ పల్లి డీఎస్పీ రాములు**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 30:** నేరాల నియంత్రణలోనూ, నేరస్థులను వేగంగా పట్టుకోవడంలోనూ సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని మెట్పల్లి డీఎస్పీ రాములు అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా, మెట్పల్లి 26వ వార్డులో కౌన్సిలర్ బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఒక కన్నులా పని చేస్తూ, నేర పరిశోధనలో శక్తివంతమైన ఆయుధంగా మారాయని పేర్కొన్నారు. పట్టణంలో లేదా వార్డుల్లో జరిగే చిన్న పాటి అల్లర్ల నుండి పెద్ద నేరాల వరకు ప్రతి అంశాన్ని ఈ కెమెరాల ద్వారా 24 గంటల పాటు నిఘా పెట్టవచ్చని తెలిపారు. ఏదైనా అ వా ం చ ీ నీ య ం సంఘటన జరిగినప్పుడు నిందితులను పక్కా ఆధారాలతో పట్టుకోవడానికి సీసీ ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక భద్రత కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొని యాడారు. ప్రజల సహకారం ఉంటేనే శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడగలమని, ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నేర రహిత సమాజానికి సహకరించాలని డిఎస్పీ రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సీఐ అనిల్, ఎస్ఐ కిరణ్ కుమార్, స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ బొడ్ల రమేష్తో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వీర హనుమాన్ విజయ యాత్ర

**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 30:** ధర్మపురి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ హిందూ యువజన సంఘాల ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం నుండి హిందూ సంఘాల నాయకులు హనుమాన్ భక్తులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్ పటేల్ విగ్రహం గాంధీ చౌక్ ల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, విశ్వహిందూ పరిషత్ నాయకులు కస్తూరి రాజన్న, సంధి నర్సయ్య పాల్గొన్నారు.

